శ్రీరామ

శుభమస్తు శ్రీరస్తు అవిఘ్నమస్తు

శ్రీ యజ్ఞేశ్వరాయనమః అవ్యాన్నో హవ్యవాహనః

# సాగ్నిచిత్య వ్యూఢైకాదశరాత్ర పౌండరీక మహాయాగాహ్వాన పత్రిక

కాణ్డద్వయోపపాద్యాయ కర్మబ్రహ్మస్వరూపిణే ।
స్వర్గాపవర్గ రూపాయ యజ్ఞేశాయనమో నమః ॥

దేవాన్భావయతానేన తే దేవా భావయన్తు వః ।
పరస్పరం భావయన్తశ్శ్రేయః పరమవాప్స్యథ ॥

అన్నాద్భవన్తిభూతాని పర్జన్యాదన్న సమ్భవః ।
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞః కర్మ సముద్భవః ॥





జగద్గురువుల దివ్యానుగ్రహముతో

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్లవనామ సంవత్సర వైశాఖ శుద్ధ నవమి మొదలు జేష్ఠ శుద్ధ పూర్ణిమ పర్యంతం

శుక్రవారం మే 21, 2021 నుండి జూన్ 24, 2021 వరకు

కీ॥శే॥ అనేక క్రత్వనుష్ఠాతలు త్రివేదీ కాండత్రయశ్రౌతి ఇత్యాది అనేక విశేషణ విశిష్టులు యజనయాజన తత్పరులు బ్రహ్మశ్రీ దెందుకూరి అగ్నిహోత్ర మహాగ్నిచిద్యజ్వ గారి పౌత్రుడు, నిత్యాగ్నిహోత్రి ఇత్యాది విశేషణ విశిష్టులగు బ్రహ్మశ్రీ దెందుకూరి లక్ష్మినృసింహయజ్వ జ్యేష్ఠకుమారులు కృష్ణయజుర్వేదఘనాంతస్వాధ్యాయులు త్రిశ్రౌతులు యజనయాజనతత్పరులు **"ఘనపాఠి" దెందుకూరి సదాశివసోమయాజి**చే విజయవాడ కృష్ణాతీరమందు **పౌండరీక యాగము**ను ప్రఖ్యాతగాంచిన పండితుల సమక్షములో అనుష్ఠించబడును.

Website : www.kamakoti.org
E-mail : kanchimutt@gmail.com

☎ : 044-2722 2115
Acts: 044-2722 4236
Fax : 044-2722 4305

II Sri Chandramouleeswaraya Nama: II
Sri Sankara Bhaghavadpadacharya Paramparagatha Moolamnaya Sarvajnapeeta
His Holiness Sri Kanchi Kamakoti Peetathipathi
**JAGADGURU SRI SANKARACHARYA SWAMIGAL**
Srimatam Samsthanam
No. 1, Salai Street, KANCHEEPURAM - 631 502.

Date : ...............................

"లోకక్షేమసుఖావహం శ్రుతినుతం సర్వేతిబాధాహరం
వ్యూఢైకాదశరాత్రయాగమతులం యస్సాగ్నిచిత్యం శుభం.
సశ్రద్ధం తనుతే సదాశివ ఇతి ప్రఖ్యాతనామా కృతీ
శ్రీమచ్చంద్రమౌళీక్షణవశ్యైః స ప్రాప్నుయాన్మంగలం"

వేదోఖిలో ధర్మమూలం అని వేదములే అన్ని ధర్మాలకు మూలమని చెప్పబడినది. అటువంటి వేదముల చేత నిర్దేశింపబడిన కర్మలు చిత్తశుద్ధిని ఇచ్చి మోక్షమునకు దారితీసి లోకక్షేమాన్ని ప్రసాదించే ఐహికాముష్మిక శ్రేయో మార్గమై విరాజిల్లితున్నాయి.

"యజ్ఞేను దేవాస్తుష్యంతి యజ్ఞే సర్వం ప్రతిష్ఠితం ..
యజ్ఞేన ధ్రియతే పృథ్వీ యజ్ఞస్తారయతే ప్రజా .
అన్నేన భూతా జీవంతి పర్జన్యాదన్నసంభవః ..
పర్జన్యో జాయతే యజ్ఞాత్ సర్వ్వం యజ్ఞమయం తతః"

అని కాళికాపురాణమందు యాగమహిమ వివరింపబడి యున్నది. సోమయాగం మొదలగు యాగములు పలురకాల ఐహిక ఆముష్మిక శ్రేయస్సులని ప్రసాదిస్తున్నాయి. అటువంటి యాగములు సకల లోకాలకు శ్రేయస్సునిచ్చి జ్ఞానమార్గానికి ద్వారములుగా వెలుగుచున్నవి. అట్టి యాగములలో సాగ్నిచిత్య వ్యూఢైకాదశరాత్ర యాగమును ఉదితోదిత కులశీలురైన దెందుకూరి సదాశివసోమయాజి విజయవాడ యందు 21.05.2021 నుండి 23.06.2021 వరకు నిర్వహింపబోవుచున్నారని తెలిసి కడుంగడు సంతసించితిమి.

శ్రీమహాత్రిపురసుందరీసమేత శ్రీచంద్రమౌళీశ్వర స్వామివారల కృపావిలాస దోరణుల చేత ఈ యాగము సమస్తలోకానికి క్షేమమునిచ్చి యజమానికి అలాగే భాగం పొందినవారికి కూడా ఐహికాముష్మిక శ్రేయస్సునిచ్చి ఇప్పుడున్న ఈతిబాధల నుండి లోకమును రక్షించుగాక అని ఆశీర్వదిస్తున్నాము.

నారాయణస్మృతిః

శ్రీశార్వరి-భాద్రపద-కృష్ణ-ద్వాదశి
శివస్థానం, తేనంబాక్కం

వేదనిధి బ్రహ్మశ్రీ దెందుకూరి అగ్నిహోత్ర ఘనపాఠి పౌండరీక యాజులుగారు



**వైదికకర్మాచరణావశ్యకత–**

సమస్త ప్రాణులకు లోకమున సుఖశాంతులతో జీవనయాత్రను కొనసాగించుటకు వేదోక్తకర్మాచరణము తప్ప మరియొక మార్గము లేదు అనేదిగీతాచార్యుడైన శ్రీకృష్ణపరమాత్మ యొక్క ఉపదేశము.భగవంతుడు ప్రధానముగా ఆత్మతత్త్వమును తెలియజేయుటకై గీతోపదేశమును గావించినప్పటికిన్నీ "కురు కర్మైవ తస్మాత్త్వం" "ముక్తసంగః సమాచర" "యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే" అను వచనములతో కర్మయోగము లేనిచో ఆత్మతత్త్వమును తెలుసుకొనుట అసాధ్యమనే అభిప్రాయముతో కర్మయోగమును ఉపదేశించెను. వేదము కూడ సారాంశముగా ఆత్మతత్త్వజ్ఞానమునకు సాధనమైన చిత్తశుద్ధికి కర్మలే ప్రధానసాధనములని తెలియుజేయుచున్నది. కనుక కర్మానుష్ఠానము తరణోపాయము గాన అవశ్యముగా అనుష్ఠించవలసియున్నది. మరియు కర్మలు జ్ఞానసాధనములే కాక సమస్తమానవాళికి వారి వారి కోరికలను తీర్చుటకు సాధనములుగా కూడ "ఏష వోఽస్త్విష్టకామధుక్" అని గీతాచార్యులు తెలియజేసినారు. కనుక వారి వారి అభీష్టసిద్ధికైనను కర్మాచరణయొక్క ఆవశ్యకత కలదు. అట్లే యజ్ఞాదులను అనుష్ఠించనిచో అన్నోదకములకే లోపము వచ్చును. మేఘములు తద్వారా సువృష్టి-సుభిక్షములు అన్నీ కూడా కర్మాచరణచేతనే సాధ్యములగుటచేత కర్మాచరణ లోపించినచో లోకములో మానవాళికి మనుగడ కూడా కష్టమని గీతాచార్యులు "శరీరయాత్రాఽపి చ తే న ప్రసిద్ధ్యేదకర్మణః" అను వచనములచే తెలిపియున్నారు. కనుకనూ వైదికకర్మాచరణ అత్యావశ్యకము.

**సోమయాగానుష్ఠానావశ్యకత**

అట్టి కర్మలలో సోమయాగము మిక్కిలి ప్రశస్తమైనది. అర్హుడైన ప్రతీ వ్యక్తి తన జీవనమున ఒకసారి అయినను సోమయాగమునుష్ఠించనిచో దేవతానుగ్రహము చేత, అనేకజన్మార్జిత పుణ్యముల చేతనూసంప్రాప్తించినటువంటి మానవజీవితము వ్యర్థమనియు మరియు దేవతలకు ఋణపడి ఉంటాడనియుశ్రుతిస్మృతులు పేర్కొనుచున్నాయి. అట్లే శ్రుతిస్మృతులలో అర్హత ఉండి సోమయాగములనాచరించనిచో కర్తవ్యాతిక్రమణము వలన దోషములు కూడా సంక్రమించును. తత్పరిహారమునకై ప్రాయశ్చిత్తములను కూడా అనుష్ఠించవలయునని పేర్కొనబడియున్నది. గాన సోమయాగము అర్హులచే అవశ్యముగా అనుష్ఠింపబడవలసియున్నది.

**పౌండరీకయాగావశ్యకత-ప్రశస్తి**

అట్టి సోమయాగముల "రుద్రసంఖ్య" అనగా ఏకాదశ-పదకొండు సంఖ్యతో కూడిన ఒక మహాయాగమే పౌండరీకయాగము. అట్టి యాగమునకు ఫలము సకలవిధసమృద్ధులను సకలసంపదలను పొందుట. గాన అన్నివిధములగా క్షీణించియున్న ప్రకృతకాలదేశమాన పరిస్థితులను అనుసరించి ఈ యాగమును అనుష్ఠించుట అత్యావశ్యకము. ఈ కలికాలములో చేయదగిన యాగములలో మిక్కిలి ప్రశస్తమైనది, అతి పెద్దది, మాసాధికదిన సాధ్యమైనదిఋగ్యజుస్సామవేదమంత్రములు అత్యధికముగా వినియోగింపబడే ఒకానొక మహాయాగమే ఈ పౌండరీకమహాయాగము. శ్రీమద్రామాయణమున కూడ శ్రీరామచంద్రమూర్తి అనుష్ఠించిన మహాయాగములలో "పౌండరీకాశ్వమేధాభ్యాంవాజపేయేన చాసకృత్" అని పౌండరీకయాగము ప్రప్రథమముగాపేర్కొనబడినది. అట్టి పౌండరీకయాగములలో ఒకానొక విశేషరూపముగా వ్యూఢవిధానముతో చేయు ఈ పౌండరీకయాగమునకు ఫలవిశేషమేమనగాఛందస్సులయొక్క స్థానవినిమయముల ద్వారా ఏర్పడువిశేషసంబంధములచేత వలె లోకమున కూడ జనులకుస్థానవినిమయముల ద్వారా కలుగు విశేషసంబంధములచే అన్యోన్యము పరస్పరసంబంధములు ఏర్పడుట అని పేర్కొనబడియున్నది. ఈ యాగమున సాక్షాత్తు యజ్ఞపురుషుడు శ్రీమహావిష్ణువు తన వాహనమగు ఛందోమయమైన గరుత్మంతుని పైన వలె ఆ ఆకారముతో కూడిన వేదికపైన అచింత్యరూపముగా ఆరాధింపబడుచున్నాడు. అట్లే అనేకవిధ వేదసారభూతములైన వ్యాహృతులు మరియు నిత్యాభిషేకాదులలో వినియోగింపబడే శ్రీరుద్రచమకపురుషసూక్తాదులు మొదలగు అనేక మహామంత్రములన్నియు వినియోగింపబడుచున్నవి.అందుచేతనూ ఈ యాగముఅపురూపమైనది. మరియు ఈ యాగములో సాధారణసోమయాగసంస్థలలో జరుగు దీక్షాదికార్యకలాపముతో కలిపి విశిష్టమైన కార్యకలాపములు కలిసి జరుగుతూ ఉండును. దానిచేత ఈ యాగప్రక్రియ అట్టి యాగాభిజ్ఞులైనటువంటి విద్వాంసులకే మిక్కిలి ఆసక్తిని కలుగజేయునది, తదితర భక్తజనులకున్నూ మిక్కిలి ఆనందమును కలుగజేయునదిగా యుండును.అట్టి ఈ యాగమునువేదములన్నియు మిక్కిలి కొనియాడుచున్నవి గానతః యాగప్రాశస్త్యము మన మాటలకందనిది.

**ప్రకృతయాగ ముఖ్యాంశములు**

సాధారణముగా ఐదురోజుల నుండి జరుగుసంస్థారూపసోమయాగముల కంటే ఈ యాగముయొక్క కాలపరిమితి మాసాధికమై యున్నది.అట్లే సోమసంస్థలకు ఒకరోజు నుంచి పదిహేడు రోజులవరకు “దీక్షాదినములు” అనగా యమనియమములను స్వీకరించి పరిపాలించవలసిన దినములు పరిమితము కాగా ఈ యాగముయొక్క దీక్షాకాలములు సంవత్సరముకాలపర్యంతములైనవిగా కొనియాడబడియున్నవి.

**దీక్షా(అహస్సు) ప్రథమదినము**– ఈ రోజున జరుగు కార్యకలాపములో ఉఖా-ఉఖ్యాగ్నిసంపాదన అనేది మిక్కిలి ముఖ్యమైనది. దీనినతః యాగమున ఆరాధింపబడే అగ్నిస్వరూపుడగు యజ్ఞభగవానునియొక్క ఆవిర్భావము అచింత్యరూపమై యున్నది. మరియుఉఖ్యాగ్నిధారణ మొదలగు కార్యక్రమములు అపూర్వముగా దర్శించవలసియున్నవి . అట్లే సోమసంస్థలలో యజ్ఞపురుషుని శిర ఆద్యవయవనిష్పత్తియాగసామర్థ్యములకు మూడురోజులపాటు “ప్రవర్గ్య,ఉపసద్” యాగములను అనుష్ఠించవలసియుండగా ఈ మహాయాగమునపన్నెండు దినములు “ప్రవర్గ్య,ఉపసద్” యాగములను అనుష్ఠించవలసియున్నది.ఈ పన్నెండు రోజులలో మొదటిరోజు, చివరి రోజులు మిక్కిలి ప్రధానమైన కార్యకలాపములు కలిగినవిగా యున్నవి.

అందున**ప్రథమదినముప్రాయణీయా(అహస్సు)**– ఈ రోజునగార్హపత్యాగ్నివేదికా నిర్మాణము, మహావేదినిర్మాణము, అవాంతరదీక్షాస్వీకారము జరుగును. లక్ష్మీనారాయణప్రతిరూపములగు పుష్కరపర్ణరుక్మసువర్ణపురుషులనుమరియుభగవదవతారరూపమైన కూర్మమునుయజ్ఞవేదికి క్రింద విశిష్టములైన మహామంత్రములతో ఉంచి, దానిపైన వివిధాకృతులను కలిగిన ఇష్టక(ఇటుక)లద్వారా గరుడాకృతితో గల ఐదు స్తరములయాగవేదిక యొక్క నిర్మాణము కూడ ఆరంభింపబడును. వేదికానిర్మాణమందు ఉపయోగింపబడే ప్రతిఇష్టక అనేక కామధేనువులతో సమానంగా శ్రుతిలో పేర్కొనబడినది గాన సమస్త అభీష్టములను ఇవ్వగలిగినది. ఈ రోజు ప్రక్రియ మిక్కిలి దర్శించి ఆనందించతగినది. తదుపరిపదిరోజులు అవశిష్టయాగవేదికాస్తరనిర్మాణము విశేషకార్యక్రమముగా కలదు.

అందున **పన్నెండవరోజు అగ్నిషోమీయా(అహస్సు)**–ఈరోజున ఐదవ స్తరములోవివిధఛందస్సులతో కూడిన మంత్రవిశేషములు మొదలుగు అనేకమహామంత్రములతో యాగవేదిక పూర్తిగా నిర్మింపబడుచున్నది. చివరి ఇష్టకపై యజుర్వేదములో ప్రత్యేకముగా కొనియాడబడే శతరుద్రీయము అనగా శ్రీరుద్రముతో మేకపాలతోహోమము అభిషేకమువలె జరుగును. శతరుద్రీయము వంటి మహామంత్రములతోఇట్టి ప్రక్రియప్రప్రథమముగా ఇక్కడే చెప్పబడియున్నది. అట్లే సమస్తకోరికలను తీర్చునదిగా ప్రసిద్ధిచెందిన చమకముతోనూ వసోర్ధారాహోమము కూడ ఈ యాగమందే ప్రప్రథమముగా ఉపదేశింపబడియున్నది.పరమాత్మను ప్రతిపాదించునవి, సకలపాపములను పోగొట్టునవైన వైశ్వకర్మణమంత్రములచే వైశ్వకర్మణహోమములు జరుగును. తదుపరి ఉత్సవమూర్తినివలె ఆ యజ్ఞేశ్వరుడుని వేదికపైకి తీసుకువచ్చు విశేషప్రక్రియ కూడా కనురాలకింపదగినది. మరియు పదునాలుగు ఓషధులతో వాజప్రసవీయహోమములు మొదలగు అనేక విశిష్టకార్యక్రమములు నిర్విరామముగా జరుగుచూ పరమానందాన్ని కలిగించగలవు. ఈ రోజున సర్వజగదుత్పాదకులైన అగ్నిషోమదేవతలకు హవిర్భాగములను అందించుట అనే మరియొక విశేషకార్యక్రమము కలదు.దానిచే లోకమునకు అగ్నిషోమీయదేవతానుగ్రహముకలుగును. గాన ఈ రోజున జరుగు ప్రత్యేకకార్యకలాపములన్నియు మిక్కిలి అవశ్యసందర్శనీయమై యున్నవి.

**ప్రధానయాగదినములు**–ఇట్లుయజ్ఞపురుషుడు ప్రబలుడైన పిమ్మట పదకొండురోజులపాటు ప్రధానసోమయాగములు అవిచ్ఛిన్నముగా ప్రతిరోజు జరుగనున్నవి. ప్రతిరోజు బ్రాహ్మీముహూర్తము నుండి రాత్రివరకు లేక మరుసటిరోజు ఉదయము వరకు జరిగేట్లుగా దినదినాభివృద్ధిగాసోమయాగములు జరుగగలవు, ప్రతిఒకరోజు ఒక్కొక్క దేవతకు సంబంధించిన హవిర్భాగములను అందించుచూఅత్యంత మనోహరములైనట్టి, సామవేదఋగ్వేదములకు సంబంధితానేకమంత్రవిశేషసాధ్యములైన స్తోత్రశస్త్రములతో అత్యాకర్షణీయముగా ఇంద్రాది దేవతలను స్తుతించి వారికి సోమహవిర్భాగములను అందించుట జరుగును. ప్రతిఒక్క దినమునకు సంబంధించిన ఫలములు వేదములలో విశేషముగా పేర్కొనబడియున్నవి. అట్లే స్తోత్రశస్త్రములకు సంబంధించిన ఫలవిశేషములు కూడ ఆయావేదములలో మిక్కిలి ప్రశస్తముగా ప్రతిపాదింపబడియున్నవి. ప్రతిరోజు ఋత్విక్కులకు విశేషముగా దక్షిణాదానములు చెప్పబడియున్నవి. వాటి ఫలములు అనంతములు.ఇతరాస్తికజనులు ఇట్టి అమూల్యమైన యాగములయొక్క ఫలమును పొందుటకు ఉపాయముఅవశ్యము దర్శించి సహకరించుట మాత్రమే. ఇట్లు పదకొండురోజులు జరిగిన పిమ్మట అవభృథము, దీక్షావిరమణ మొదలగు ఉత్తర అంగకలాపములుజరుగును. ఈ విధముగా మాసాధికదినములలో ఈ యాగము అత్యంత వైభవోపేతముగా అనుష్ఠింపబడవలసియున్నది.

**యజమానప్రశస్తి** - వ్యయప్రయాససాధ్యమగు ఈ యాగమును ఇట్టి కాలమున తలపెట్టుటయే మిక్కిలిక్లిష్టమైయున్నది. అయినప్పటికిన్నీ ఇట్లు అనుష్ఠించవలయునని సంకల్పము కొందరికైననూ కలుగుట మనందరిఅదృష్టముగా భావించవలసియున్నది. అందులోనూ ఈ యాగప్రక్రియను సంపూర్ణముగా అవగతం చేసుకొని మూడువేదములలో గల ఈ యాగమంత్రములను అధ్యయనధారణాదులను చేసి ఈ యాగమును అనుష్ఠించి తద్ద్వారా లోకక్షేమమును అందజేయు మహనీయులు మిక్కిలి విరళముగా ఉన్నారు. అందులో విశిష్టాధికారులు శ్రౌతయజనయాజనపరంపరకు చెందినటువంటి ఇట్టిమహనీయులు ఈ యాగమును అనుష్ఠించుట గమనార్హం.

**(ఆస్తికజనులకు విజ్ఞప్తి)** - ఇట్టిస్థితిలో ధర్మపరిరక్షణద్వారా లోకక్షేమమును గోరు ఆస్తికజనులైన మనందరికీఈ యాగములు కనుమరుగు కాకుండగా కాపాడుకొనుట అత్యావశ్యకమై యుండుటచే ఆస్తికజనులందరూ ఇట్టి మహాయాగమునకు శ్రద్ధాభక్తులతోవారి వారి శక్తిని అధిగమించి కూడా ధనవస్తురూపములలో సహకారసంపత్తులను అందించవలసిన అవసరం ఉన్నది.గాన ఇట్టిమహనీయులు అనుష్ఠించు ఈ మహత్తరయాగమును ఆస్తికమహాజనులందరూ దర్శించి స్వహస్తపరహస్తములతోసహకరించి యజ్ఞేశ్వరకృపాపాత్రులు కాగలరని ఆశిస్తున్నాము.

గమనిక –యాగ విరామసమయమున పండితులచే ప్రధానసోమయాగముల యొక్క వైశిష్ట్యము, ప్రాశస్త్యము, ఫలాతిశయము ఉపన్యసించబడును.

ఇట్లు

యజ్ఞేశ్వరభక్తబృందము

# సంకల్పాద్యవభృథాన్తము జరుగు క్రియా కలాపములు

ది.21-05-2021న గణపతిపూజ, వ్రాతపతీష్టి, వేదపారాయణ.
ది.22-05-2021న పవిత్రేష్టి, వేదపారాయణ.
ది.23-05-2021న విఘ్నేశ్వరపూజ, పౌండరీక యాగ సంకల్పము,
త్రైధాతవీయ, ఋత్విగ్వరణం, వాయువ్య యాగం,
దీక్షణీయేష్టి, దీక్ష, ఉఖ్యాగ్ని ఉత్పత్తి,
ఉఖ్యాగ్ని ధారణం, వ్రతము.
ది.24-05-2021 నుంచి ది.29-05-2021 దీక్షా ధర్మములు
ది.29-05-2021న యాగశాలా ప్రయాణం ప్రవేశం
ది.30-05-2021న ప్రాయణీయాహస్సు:- గార్హపత్యచితి -
ఆయతన కల్పనం, ప్రాయణీయేష్టి, వేదీకరణం,
సోమక్రయణం, ఆతిథ్యేష్టి, అగ్నిమానం,
ప్రాత:ప్రవర్గ్య - ఉపసత్తు సుబ్రహ్మణ్యాహ్వానము,
ఇష్టకోపధానం, సాయం ప్రవర్గ్య -
ఉపసత్తు సుబ్రహ్మణ్యాహ్వానము.
ది.31-05-2021 నుండి ది.09-06-2021 వరకు ప్రాతస్సాయం
ప్రవర్గ్య-ఉపసత్తులు, సుబ్రహ్మణ్యాహ్వానములు,
చిత్యుపధానములు.
ది.10-06-2021 ప్రాత: ప్రవర్గ్య - ఉపసత్తు, సుబ్రహ్మణ్యాహ్వానము,
యాజ్ఞసేన చితి శేషం, సాయంప్రవర్గ్య -
ఉపసత్తు సుబ్రహ్మణ్యాహ్వానము, అగ్ని ప్రణయనము,
వైశ్వానరేష్టి, వసోర్ధారాహోమము (చమక హోమము),
వాజ ప్రసవీయ హోమము, సామ్రాజ్యాభిషేకము,
అగ్నీషోమీయ ప్రణయనము - యాగం,
నామసుబ్రహ్మణ్యాహ్వానము, వసతీపరిగ్రహణము,
దేవసోహవిస్సులు, హవిర్యాగము, సుత్యాన్వాధానము.

ది.11-06-2021న త్రివృదగ్నిష్టోమము, ఆగ్నేయయాగం
ది.12-06-2021న పంచదశోక్థి, ఐంద్రయాగం
ది.13-06-2021న సప్తదశోక్థి, ఐంద్రయాగం
ది.14-06-2021న ఏకవింశష్షోడశి, సారస్వతయాగం
ది.15-06-2021న త్రిణవోక్థి, సవిత్రుయాగం
ది.16-06-2021న త్రయస్త్రింశోక్థి, సౌమ్యయాగం
ది.17-06-2021న చతుర్విగ్ంశోక్థి, వైశ్యదేవయాగం
ది.18-06-2021న చతుశ్చత్వారిగ్ంశోక్థి, పౌష్ణయాగం
ది.19-06-2021న అష్టాచత్వారిగ్ంశోక్థి, మరుతయాగం
ది.20-06-2021న పంచవింశ అగ్నిష్టోమం (మహావ్రతం),
బృహస్పతి యాగం
ది.21-06-2021న వైశ్వానరాతిరాత్రం, వారుణయాగం,
దక్షిణాదానము,
ది.22-06-2021న ఆశ్వినశస్త్రం, యజ్ఞపుచ్ఛం, అవభృథం,
ఉదయనీయా, అమీక్షా యాగములు,
త్వాష్ట్రయాగం, ప్రకృతీష్టి, త్రైధాతవీయ యాగం.
ది.23-06-2021న సౌత్రామణీయాగం
ది.24-06-2021న మైత్రావరుణీ ఆమిక్షయాగం

## విరాళములు పంపగోరువారు

**AGNIHOTRA MAHAAGNICHITVEDA SROWTHA YAGA SAMRAKSHANA PUBLIC CHARITABLE TRUST**
(AMVSYSPC TRUST)
A/c.No.014510100067987
IFSC Code:ANDB0000145
Googlepay Nos:9440366904, 9849289517

## వివరాల కొరకు


**D. Sada Siva Ghanapathi Somayaji - 9440366904**
**D. Laxmi Narasimha Somayaji - 9849132500**
**D. Kasi Viswanath Sarma - 9849289517**

D.No.27-27-8, Maddulapallivari Street, Governorpet, **VIJAYAWADA**-520002.